
నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
బుధవారం
14-2-2024
పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


# ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్ రెడ్డి



## టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**పాలకొండ, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్ రెడ్డి అని, మూడు రాజధానులు నాటకమాడి ఒక్క ఇటుక కూడా ఇంత వరకు వేయలేదని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మంగళవారం పాలకొండలో ఏర్పాటు చేసిన శంఖారావం సభలో నారా లోకేష్ మాట్లాడారు. ఉత్తరాంధ్రకు ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు. పోరాటాల గడ్డ, ఉద్యమాల గడ్డ ఉత్తరాంధ్ర. ఏ రాష్ట్రం, దేశం వెళ్లినా సిక్కోలు వాసులే ఉంటారు. మన రక్తంలోనే కష్టపడేతత్వం ఉంది. అసలు ఉత్తరాంధ్ర స్పీడే వేరు. ఎవరైనా మంచిపని చేస్తే జీవితాంతం గుర్తుంచుకుంటారు. చెడు చేస్తే తాట తీస్తారు. మన్యం వీరుడు అల్లూరు సీతారామరాజు నడిచిన పుణ్యభూమి. ఇలాంటి ప్రాంతానికి రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. జగన్ నిజం చెబితే తల వంద ముక్కలు అవుతుంది. అబద్ధాలకు, మోసాలకు ప్యాంట్, షర్ట్ వేస్తే జగన్ రెడ్డిలా ఉంటారు. 45 ఏళ్లు దాటిన ఎస్టీ మహిళలకు పెన్షన్ ఇస్తామన్నారు. ఇచ్చారా? ఎన్నికల ముందు 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, ఏడాదికి 6వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీచేస్తామని చెప్పి మడమతిప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్స్ మూసేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ ఎత్తేశారు. ఎన్నికలకు రెండునెలల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ పేరుతో డ్రామా ఆడుతున్నారు. అధికారంలోకి వచ్చాక ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, పెండిరగ్ పోస్టులన్నీ భర్తీ చేసే బాధ్యత టీడీపీ-జనసేన ప్రభుత్వం తీసుకుంటుంది. ఎన్నికలకు కనీసం నాలుగు నెలల ముందు కూడా గ్రూప్-2 విడుదల చేయలేదు. కేవలం రెండు నెలల ముందు విడుదల చేస్తున్నారు. లక్షలు లక్షలు పెట్టి కోచింగ్ లు తీసుకుంటే కేవలం 800 గ్రూప్ - 2 పోస్టులు భర్తీ మాత్రమే భర్తీ చేస్తున్నారు. దీనికి 5 లక్షల మిగతా 2లో

# ఆరోగ్యం కోసమే 'ఆడుదాం ఆంధ్రా'



### మట్టిలో మాణిక్యాలకు జాతీయ, అంతర్జాతీయ ఛాన్స్‌లు-ఆడుదాం ఆంధ్రా ముగింపు సమావేశంలో సీఎం జగన్





**విశాఖపట్నం, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్ :** యువతలో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు మట్టిలో మాణిక్యాలుగా ఉన్న పల్లె యువతకు అద్భుతమైన అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించడమే లక్ష్యంతో ఉన్నామని సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. విశాఖలోని డాక్టర్ వైఎస్ఆర్ క్రికెట్ స్టేడియంలో మంగళవారం జరిగిన 'ఆడుదాం ఆంధ్రా' ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వ్యాయామానికి ఉన్న అవసరం పట్ల ప్రజలకు అవగాహన పెరగటం చాలా అవసరమన్నది ఈ పోటీల మొదటి ఉద్దేశమన్నారు. గ్రామ స్థాయి నుంచి ఎవరు కూడా ఎప్పుడూ ఊహించని పద్దతిలో మన మట్టిలోని మాణిక్యాలను గుర్తించారని, వారికి మనం సానబట్టగలితే సరైన శిక్షణ ఇవ్వగలితే మట్టిలో ఉన్న మాణిక్యాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన ఆంధ్ర రాష్ట్ర పిల్లలుగా పరిచయం చేయగలుగుతామన్నది రెండో ఉద్దేశమన్నారు. ఈ రెండు ఉద్దేశాల్లో భాగంగానే క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ ఇటువంటి ఐదు రకాల క్రీడలను కూడా గత 47 రోజులుగా గ్రామస్థాయి నుంచి ప్రోత్సహించే కార్యక్రమం చేశామని అన్నారు. ఇందులో దాదాపుగా 25 లక్షల 40 వేల మంది క్రీడాకారులు గ్రామ స్థాయి నుంచి పాల్గొన్నారని తెలిపారు. దాదాపు 47 రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఏకంగా 3లక్షల 30 వేల పోటీలు గ్రామ, వార్డు స్థాయిలో జరిగాయని చెప్పారు. లక్షా 24 వేల పోటీలు మండల మిగతా 2లో

# హైదరాబాద్‌ను మరి కొంతకాలం ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలి

### గడువు పొడిగిస్తే రాష్ట్రానికి మేలు జరుగుతోంది: వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి



2లో

# వినేవాళ్లు ఎర్రివాళ్లు అయితే చెప్పేవారు షర్మిల: మంత్రి రోజా



**విశాఖపట్నం, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్ :** అందితే జుట్టు.. అందకపోతే కాళ్లు చంద్రబాబు నైజమని మండిపడ్డారు మంత్రి ఆర్కే రోజా. పవన్ కల్యాణ్ మాటలను ప్రజలు నమ్మలేదని.. అందుకే షర్మిలకు చంద్రబాబు స్క్రిప్ట్ ఇచ్చి చదివిస్తున్నారని విమర్శించారు. విశాఖపట్నంలో ఆడుదాం ఆంధ్రా ముగింపు వేడుకల సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ.. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డిని విమర్శించిన చంద్రబాబుతో షర్మిల ఎలా కలుస్తున్నారని ప్రశ్నించారు. వైఎస్సార్‌ను పంచలు ఊడదీసి కొడతామన్నా పవన్‌కు ఎందుకు కలిశారని మండిపడ్డారు. రేవంత్ అవినీతిపరుడు, టీడీపీ కోవర్టన్న షర్మిల.. ఆయన్ను ఎలా కలిశారని ప్రశ్నించారు. అలాంటి మిగతా 2లో

# కనకమ్మ ఈవోగా శ్రీనివాసుల రెడ్డి




**విశాఖపట్నం, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్ :** బురుజుపేటలో వేంచేసిన శ్రీకనకమహాలక్ష్మి ఆలయ ఈవోగా పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నెల్లూరు నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ఈఈ వెంకటరమణ, ఈఏవో సహా ఆనంద్ మిగతా 2లో

# విద్యపై ఖర్చు భవిష్యత్ తరానికి పెట్టుబడి

### ఎడెక్స్ ద్వారా ఉచితంగా 2వేల ఆన్‌లైన్ కోర్సులు -40వేల మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్

### రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ -జెఎన్‌టియు జీవీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్:** విద్యపై ఖర్చుపెట్టే ప్రతీపైసా భవిష్యత్ తరానికి పెట్టుబడిగా తమ ప్రభుత్వం భావిస్తోందని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో రికార్డు స్థాయిలో సుమారు రూ.73వేల కోట్లను ఖర్చు చేశామని, అదీ విద్యకోసం తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత అని అన్నారు. స్థానిక జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీకారం చుట్టారు. సుమారు రూ.3.25 కోట్లతో నిర్మించిన బాలికల హాస్టల్ భవనాన్ని, ఒక్కొక్కటి రూ.1.25 కోట్లతో నిర్మించిన సివిల్, మెటలర్జీ లేబరేటరీ భవనాలను ప్రారంభించారు. సుమారు రూ.3.80 కోట్లతో నిర్మించనున్న వైస్ ఛాన్సలర్ లాంజ్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో విశ్వవిద్యాలయ మ్యాగ్జైన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, మన విద్యార్థులను ప్రపంచస్థాయి విద్యార్థులుగా తీర్చిదిద్దడమే ఆయన లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టడం, ట్యాబ్‌ల పంపిణీ, సిబిఎస్‌సి సిలబస్, ఐబిఎం తో ఒప్పందం తదితర కార్యక్రమాలను వివరించారు. ఉన్నత విద్యకోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలోనే ఆన్‌లైన్ విధానంలో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ప్రపంచంలోని పలు ప్రముఖ విశ్వవిద్యాలయాలతో ఒప్పందం చేసుకొని, ఎడెక్స్ కార్యక్రమం ద్వారా సుమారు 2వేల ఆన్‌లైన్ కోర్సులను రాష్ట్ర విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు. కోర్సు ఫీజులను సైతం ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. అలాగే రాష్ట్రంలోని 40 వేల మంది విద్యార్థులకు మిగతా 2లో






# మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి

### మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ - సారవకోట మండలంలో పలు అభివృద్ధి పథకాల ప్రారంభోత్సవం



**నరసన్నపేట/ సారవకోట ఫిబ్రవరి 13 మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి అని ప్రజలందరికీ తిరుగులేని సంక్షేమము కొనసాగుతుందని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. సారవకోట మండలంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు, పలు భవనాలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలనందిస్తున్న జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మరో 30 ఏళు కొనసాగుతారని వైసీపీ ప్రభుత్వం తిరుగులేని మెజారిటీతో ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తుందని అన్నారు. సారవకోట మండలం అంగూరు గ్రామంలో 40 లక్షల రూపాయలతో నిర్మించిన మిగతా 2లో

# 2024లో వన్స్‌మోర్ అనేందుకు ఉత్తరాంధ్ర సిద్ధం

### టీడీపీ అంటేనే తెలుగు దొంగల పార్టీ -అందుకే విశాఖపై పడ్డారు విశాఖలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి వ్యాఖ్యలు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్ :** 2024లోనూ వన్స్‌మోర్ అనేందుకు ఉత్తరాంధ్ర సిద్ధంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైసీపీకే జనం పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అభిప్రాయపడ్డారు. టీడీపీ అంటే తెలుగు దొంగల పార్టీ అని, అందుకే కొన్ని పత్రికాధిపతుల సహాయంతో వారంతా విశాఖపై పడ్డారని, ఇప్పటికే ఆ పార్టీ నేతలంతా విశాఖను దోచేశారని, ఆ లెక్కలన్నీ తాము తీస్తామని హెచ్చరించారు. విశాఖ వైసీపీ కార్యాలయంలో ఆమె మంగళవారం మిగతా 2లో

# రథసప్తమి వేడుకలకు రాజుపాలెం సిద్ధం

### నేడు శ్రీఉష పద్మిని చాయా సమేత శ్రీసూర్యనారాయణ స్వామి కళ్యాణం -భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లు



**అనకాపల్లి, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్:** మండలంలోని రాజుపాలెం గ్రామంలో వెలిసిన శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఈనెల 16వ తారీఖున శుక్రవారం రథసప్తమి సందర్భంగా ఏర్పాట్లు అన్ని పూర్తి చేసామని ఆలయ చైర్మన్ కొణతాల బాబురావు తెలియజేశారు. శతకంపట్టు మిగతా 2లో




# ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

మంది పోటీపడుతున్నారు.జగన్ ను చూస్తే బిల్లప్ బాబాయ్ గుర్తుకువస్తాడు. కోట్లు ఖర్చు పెట్టి యాత్ర-2 తీసి చూడమంటే వైసీపీ ఎమ్మెల్యేలే పారిపోతున్నారు. వైకాపా ఎమ్మెల్యేలకు అంతిమ యాత్ర మొదల్కెంది.జగన్ అర్జునుడు, అభిమన్యుడు కాదు... సైకో, భస్మాసురుడు, సద్దాం హుస్సేన్.టీడీపీ కట్టిన వాటికి వైసీపీ రంగు లు వేసుకుంటున్నారు. జగన్ మీ బిడ్డ నంటూ ప్రజల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. సర్వే రాళ్లపై జగన్ రెడ్డి బొమ్మ వేసుకుంటు న్నారు.చంద్రబాబులా ఇమేజ్ రావాలని తెగ ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు విజనరీ, జగన్ రెడ్డి ప్రిజనరీ. చంద్రబాబును చూస్తే కియా గుర్తుకువస్తుంది.73 ఏళ్ల చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైల్లో నిర్భంధించారు. మొదట 3వేల కోట్ల కుంభకోణం అన్నారు, తర్వాత 270 కోట్లన్నారు, ఇప్పుడు 27 కోట్లు అంటున్నారు.అవినీతిపై చర్చించడానికి నేను సిద్ధం, మీరు సిద్ధమా అని జగన్ కు సవాల్ విసురుతున్నా.చంద్రబాబు జైల్లో ఉంటే ఆయన చేసిన మంచి పనులు రోజుకొకటి బయటకు వచ్చాయి. జగన్ లోపలుంటే ఆయన చేసిన కుంభకోణాలు బయటకొచ్చాయి.జగన్ రెడ్డిని తల్లి, చెల్లే నమ్మడం లేదు... జనం ఎలా నమ్మాలి? ఎన్నికల అవసరం తీరాక తల్లి, చెల్లిని మెడ పట్టుకుని బయటకు గెంటేశారు.జగన్ ఇంట్లో రక్షణ లేదని షర్మిల, సునీత వాపోతున్నారు. ఇక తెలుగింటి ఆడపడుచులకు ఏం రక్షణ ఉంటుంది?షర్మిల ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే వైకాపా పేటీఎం కుక్కలు ఇష్టానుసారంగా మొరుగుతున్నాయి.రెండు నెలల్లో జగన్ పని అయిపోతుంది. పేటీఎం బ్యాచ్ పక్క రాష్ట్రానికి పారిపోతారు.జగన్ ను చూస్తే కటింగ్, ఫిట్టింగ్ మాస్టర్ గుర్తుకువస్తాడు. బల్లపైన బునుగు బటన్ నొక్కి రూ.10 అకౌంట్ లో వేసి, బల్ల కింద రెడ్ బటన్ తో వంద లాక్కుంటున్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి బాదుడే బాదుడు. కరెంట్ ఛార్జీలు 9 సార్లు పెంచారు. ఆర్టీసీ ఛార్జీలు 3 సార్లు పెంచారు. రాబోయే రోజుల్లో మనం పీల్చే గాలిపైనా పన్ను వేస్తారు. అన్న క్యాంటీన్లు, పెళ్లి కానుకలు, పండుగ కానుకలు, పెన్షన్ లు కట్ చేశారు... 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి.గిరిజనులకు రావాల్సిన 16 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు. టీడీపీ వస్తే గిరిజనులకు జగన్ రద్దుచేసిన సంక్షేమ పథకాలు తిరిగి ప్రవేశపెడతాం.ప్రజలకు భరోసా కల్పించేందుకు చంద్రబాబునాయుడు- పవన్ సూపర్-6 పథకాలను ప్రకటించారు. యువతకు అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగం వచ్చేవరకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం.స్కూల్ కు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15వేలు ఇస్తాం, ముగ్గురుంటే ఏడాదికి రూ.45 వేలు ఇస్తాం.ప్రతి రైతుకు అండగా నిలబడేందుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. ప్రతి ఇంటికి ఉచితంగా 3 సిలిండర్లు ఇస్తాం.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం.18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500 ఇస్తాం, ఐదేళ్లలో రూ.90 వేలు ఇచ్చి ఆదుకునే బాధ్యత టీడీపీ-జనసేన ప్రభుత్వం తీసుకుంటుంది. 500 కోట్లతో విశాఖలో ప్యాలెస్ కట్టుకున్నారు. రేపు ఆ ప్యాలెస్ ను ప్రజల కోసం వినియోగించే బాధ్యత టీడీపీ-జనసేన ప్రభుత్వం తీసుకుంటుంది.విశాఖ రైల్వే జోన్ కు భూములు కేటాయించలేదు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు. అలాంటి ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరిస్తున్నారు. అవసరమైతే ఆ ఉక్కు ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాకు జగన్ పాదయాత్ర సమయంలో 60 హామీలు ఇచ్చారు. పెండిరగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తామని చెప్పి మాట తప్పారు. వంశధార, తోటపల్లి, నాగావళి ప్రాజెక్టులకు ఒక్క తట్ట మట్టి వేయలేదు.ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ. వంశధార-నాగావళిని అనుసంధానం చేసేందుకు చంద్రబాబు కృషి చేశారు. 72 శాతం పనులు పూర్తయ్యాయి. రోడ్లు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, పార్క్ లు నిర్మాణం చేసింది



తెలుగుదేశం పార్టీ. నేను పంచాయతీ రాజ్ మినిస్టర్ గా ఉన్నప్పుడు తండాల్లో మంచినీటి సమస్య ఉంటే సోలార్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటుచేశాం. 2019లో వైకాపాను గెలిపించారు. అభివృద్ధిని అటకెక్కించారు. 2014లో టీడీపీ గెలవకపోయినా పాలకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం. రూ192 కోట్లతో తోటపల్లి ఆధునీకరణ పనులు చేశాం.22 కోట్లతో జంపర్ కోట రిజర్వాయర్ పనులు పూర్తిచేశాం. సీతంపేటలో భూగర్భ డ్రైనేజీ, తాగునీరు కోసం రూ.4 కోట్లు ఆనాడు నేను కేటాయించాను. తండాలకు 15 ఫీడర్ అంబులెన్స్ లు కూడా ఆనాడు టీడీపీ ప్రభుత్వం కేటాయించడం జరిగింది. గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు వేశాం. సీతంపేటలో రూ.3కోట్లతో పార్క్ కట్టాం. 2019లో వైకాపాను గెలిపించారు. కళావతి గారిని రెండుసార్లు గెలిపించారు. మీ జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా?మీరు ఒక్క ఎమ్మెల్యేను గెలిపిస్తే బంపర్ ఆఫర్ లా ఇద్దరు వచ్చారు. నియోజకవర్గాన్ని కేట్ కట్ చేసుకుని ఇద్దరూ పంచుకున్నారు. ఒకవైపు కళావతి, మరోవైపు ఎమ్మెల్సీ విక్రాంత్. ఇద్దరూ ప్రజలను పీడిరచుకు తింటున్నారు.పాలకొండలో కోట్ల విలువైన భూమిని బినామీ పేర్లతో రాయించుకున్నారు. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల భూమిని కూడా ఇద్దరు నాయకులు కబ్జా చేశారు. నాగావళి, వంశధార నుంచి పెద్దఎత్తున ఇసుక దోపిడీ చేస్తున్నారు. ట్రాక్టర్ ఇసుక ఆనాడు 700 నుంచి రూ.వెయ్యి ఉంటే నేడు రూ.5వేలకు చేరింది. ఇద్దరూ దోచుకోవడం వల్లే ఇసుక ధర పెరిగిపోయింది.నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని పెద్దలు కోరారు. మనం ఎప్పుడూ తన్నే దున్నపోతు జోలికి వెళ్లం. పాలిచ్చే ఆవు దగ్గరకే వెళతాం. దున్నపోతు వైకాపా అయితే పాలిచ్చే ఆవు టీడీపీ ప్రభుత్వం.పాతపట్నం మీటింగ్ కోసం రోడ్డు మార్గంలో పాలకొండ వస్తుంటే.. మా సెక్యూరిటీ సిబ్బంది ఆంధ్రా రోడ్లు బాగా లేవు, ఒడిశా రోడ్లు బాగున్నాయని, అటు వైపు నుంచి వెళ్దామని చెప్పారు. రెండు నెలలు ఓపిక పడితే అన్ని రోడ్లు వేస్తాం. మొదటి వంద రోజుల్లో జీవో 3 తెచ్చి స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తాం. ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలు కూడా ఏర్పాటుచేస్తాం. తోటపల్లి లెఫ్ట్ కెనాల్ పనులు కూడా పూర్తిచేస్తాం. జంపర్ కోట రిజర్వాయర్ పనులు కూడా పూర్తిచేస్తాం. నిలిచిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తిచేస్తాం.అవన్నీ చేయాలంటే టీడీపీ-జనసేన నిలబెట్టిన అభ్యర్థిని గెలిపించే బాధ్యత మీరందరూ తీసుకోవాలి.నేను మంత్రిగా ఉన్నప్పుడు ఏనాడూ మీ ఎమ్మెల్యే నన్ను కలవలేదు. ఒక్క రోడ్డు అడగలేదు. నేను చేస్తుంటే అడ్డుపడ్డారు. మా అభ్యర్థిని గెలిపిస్తే ఇచ్చిన హామీలు నిలబెట్టుకునే బాధ్యత వ్యక్తిగతంగా నేను తీసుకుంటా. టీడీపీ అంటేనే కార్యకర్తల పార్టీ. 2014లో కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటుచేసి ఆదుకున్నాం. వంద కోట్లు కార్యకర్తల కోసం ఖర్చు పెట్టిన పార్టీ తెలుగుదేశం. ఆయా కుటుంబాల పిల్లలను కూడా మా అమ్మ భువనేశ్వరి చదివిస్తున్నారు. అక్రమాలను ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారు. నాపై 22 కేసులు పెట్టారు. రెడ్ బుక్ ఫైనా నాన్ బెయిలబుల్ కేసు పెట్టారు. అయినా తగ్గేది లేదు. ఎన్ని కేసుల్కెనా పెట్టుకోండి, భయపడేది లేదు. బాంబులకే భయపడలేదు. కేసులకు భయపడతామా?ఎవరైతే ఎక్కువ కేసులు పెట్టించుకున్నారో వారికి అంత పెద్ద నామినేటెడ్ పదవులు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటా. ఎన్టీఆర్ దేవుడు, చంద్రబాబు మన రాముడు, వైకాపా నాయకులకు నేను మూరు?డిని. అధికారంలోకి వచ్చాక వారికి వడ్డీతో సహా చెల్లిస్తాం. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులు వదిలిపెట్టబోం. జ్యుడీషియరీ ఎంక్వైరీ వేసి జైలుకు పంపిస్తాం.సూపర్ -6 హామీలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత టీడీపీ శ్రేణులపై ఉంది. సమయం లేదు మిత్రమా..యుద్ధానికి సిద్ధమా? వచ్చే రెండు నెలలు కష్టపడి టీడీపీ-జనసేన ప్రభుత్వాన్ని గెలిపించాలి. మన మధ్య చిచ్చుపెట్టేందుకు వైకాపా పేటియం బ్యాచ్ సిద్ధంగా ఉంటుంది. మన లక్ష్యం ఒక్కటే ఆంధ్ర రాష్ట్రం నుంచి సైకో జగన్ ను తరిమికొట్టాలి. ఈ కార్యక్రమంలో తెదేపా ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో సమస్యలను పాలకలు పట్టించుకోవడం లేదన్నారు. పాలకొండ వెనుకబాటుతనానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలే కారణమన్నారు. నియోజకవర్గంలో భూ కబ్జాలు, ఇసుక మాఫియా వారి కన్నుసన్నల్లోనే సాగుతుందన్నారు. రెండేసి మండలాలను ఇద్దరు సర్దుకుని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేకు అవినీతిలో పీహెచ్‌డీ పట్టా ఇవ్వాలన్నారు. స్థానిక నగర పంచాయతీలో కోట్లు విలువైన స్థలం ఎమ్మెల్సీ విక్రాంత్ కబ్జాలు చేయగా, ఎమ్మెల్యే కళావతి వండువలో 33 ఎకరాలు చెరువును కబ్జా చేశారన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేసుకోలేని దద్దమ్మ ఎమ్మెల్యే అని అన్నారు.

ఇద్దరు సభకు దూరమే.. : ఒకరు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, మరోకరు పొలిట్ బ్యూరో సభ్యులు పాలకొండ నియోజకవర్గం తెదేపా నాయకులతో సత్సంబంధాలు కలిగిన నేతలగా పేరొంది. అలాంటి ముఖ్య నాయకులిద్దరూ శంఖారావం సభకు హాజరుకాకపోవడంపై సర్వత్ర చర్చనీయాంశంమైంది. పాలకొండలో ఒక వర్గం అచ్చెన్నాయుడుతోను, మరోవర్గం కళావెంకటరావుతోను ఉన్నారని పార్టీలో బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వర్గపోరు మధ్య ఇద్దరు సమావేశానికి దూరంగా ఉండటం వెనుక అంతర్యమేమిటో తెలియడం లేదు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, అరకు పార్లమెంటరీ ఇన్‌చార్జ్ కిడారి శ్రవణ్ కుమార్, తెలుగు దేశం పార్టీ నాయకులు పడాల భూదేవి, హిమరక ప్రసాదరావు ,జనసేన నాయకులు నిమ్మల నిబ్రహం, గర్భాన సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పలువురు చేరిక: నారా లోకేష్ సమక్షంలో తెలుగు దేశం పార్టీలోకి పలువురు చేరారు. వీరఘట్టం మాజీ జెడ్పిటిసి సభ్యులు గేదెల రమేష్‌బాబు, భాసూరు మాజీ సర్పంచి లంక అప్పలనాయుడు, బిజెపీ పట్టణ మాజీ అధ్యక్షులు హనుమంతు తమ్మారావు, ఎన్.కె.రాజుపురం గ్రామానికి చెందిన నీలాపు అప్పారావులు తెదేపాలో చేరగా, వారికి నారా లోకేష్ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు

## నూతన డిఐజిగా బాధ్యతలు చేపట్టినశ్రీ విశాల్ గున్ని



(మొదటి పేజీ తరువాయి)

**విశాఖపట్నం, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం రేంజ్ పరి ధిలోని అదనపు ఎస్పీలు, ఏఎస్పీలు శ్రీ విశాల్ గున్ని వారిని కైలాసగిరి పోలీస్ గెస్ట్ హౌస్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లా, మన్యం పార్వతి పురం జిల్లాల సంబం ధించిన అధికారులతో సమావేశమయ్యారు. జిల్లాలలో శాంతి భద్రతలు మరియు కమ్యూనిటీ పోలీసింగంతదితర విషయాలపై వారితో డీఐజీ గారు చర్చించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ముందస్తు భద్రతాపరమైన చర్యల్లో భాగంగా చెక్ పోస్ట్ ల వద్ద విస్తృత తనిఖీలు నిర్వహించాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీ రాహుల్ మీనా ఐపీఎస్ ( చింతూరు సబ్ డివిజన్)పి.సత్యనారాయణ రావు, (అనకాపల్లి), శ్రీమతి ప్రేమ్ కాజల్ (శ్రీకాకుళం), ఏఎస్పీలు శ్రీ కే.ధీరజ్ ఐపీఎస్,(రంపచోడవరం), శ్రీ జగదీష్ ఆడహళ్లి ఐపీఎస్ (పాడేరు), శ్రీ సునీల్ షరోన్ ఐపీఎస్ (పార్వతీపురం) ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం కోసమే 'ఆడుదాం ఆంధ్రా'

(మొదటి పేజీ తరువాయి)

స్థాయిలో జరిగితే.. 7వేల 346 పోటీలు నియోజకవర్గ స్థాయిలో జరిగాయని పేర్కొన్నారు. 1731 పోటీలు జిల్లా స్థాయిలో జరిగితే.. 260 రాష్ట్ర స్థాయిలో నిర్వహించామని ఈ రోజు ఫైనల్స్‌తో ముగించుకున్నామని సీఎం జగన్ తెలిపారు. విశాఖలోని ఉత్తరాంధ్ర మన కోడి రామమూర్తి గడ్డమీద ఈ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించుకున్నామన్నారు. ఆడుదాం ఆంధ్రా కోసం రూ. 37 కోట్ల రూపాయల కిట్లు గ్రామ స్థాయి నుంచి పోటీ పడుతున్న పిల్లలందరికీ ఇచ్చామని, రూ. 12.21 కోట్ల బహుమతులు ఈరోజు పోటీలో పాలు పంచుకున్న మన పిల్లలందరికీ ఇవ్వడం జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చెన్నై సూపర్ కింగ్స్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, వీరితోపాటు మిగతా ఆటలకు సంబంధించిన ప్రో కబడ్డీ, బ్లాక్ హాక్స్, వాలీబాల్, ఏపీ ఖోఖో అసోసియేషన్, ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారంతా పాల్గొంటూ ట్యాలెంట్ కలిగిన 14 మందిని వాళ్లు దత్తత తీసుకొని మరింత ట్రైనింగ్ ఇచ్చే దిశగా అడుగులు పడుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి బొత్స సత్యన్నారాయణ, విడదల రజని, రోజా, గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వైసీపీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## వినేవాళ్లు ఎర్రివాళ్లు అయితే చెప్పేవారు షర్మిల: మంత్రి రోజా

(మొదటి పేజీ తరువాయి)

వారితో చేతులు కలిపిన షర్మిల వైఎస్ ఆత్మ క్షోభించేలా చేస్తున్నారని అన్నారు. వినేవాళ్లు ఎర్రివాళ్లు అయితే చెప్పేవారు షర్మిలని ఎద్దేవా చేశారు.. వైఎస్ ఆశయాలకు షర్మిల తూట్లు పొడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ ఆశయాలకు నిజమైన వారసుడు సీఎం జగన్ అని పేర్కొన్నారు. షర్మిలవి టైమ్‌పాస్ రాజకీయాలని మంత్రి రోజా విమర్శించారు. సీఎం జగన్‌పై విషయం చిమ్ముతూ, వైఎస్సార్‌సీపీ ఓట్లు విభజించాలన్నదే షర్మిల ఉద్దేశ్యమని అన్నారు. వైఎస్ జగన్‌ను అధికారంలో నుంచి తప్పించి.. చంద్రబాబును సీఎం సీట్లో కూర్చోబెట్టడమే వారి ప్లాన్ అని దుయ్యబట్టారు. అంతేతప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చెయ్యాలని గానీ, రాష్ట్ర ప్రజలకు మంచి చెయ్యాలన్న ఆలోచన లేదన్నారు.

## హైదరాబాద్ ను మరి కొంతకాలం ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్ :**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను విభజించి పదేళ్లు కావస్తోంది. 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు హైదరాబాద్ ను పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా ప్రకటించారు. ఇప్పుడా గడువు కూడా పూర్తి కావొస్తోంది. ఈ నేపథ్యంలో, వైసీపీ అగ్రనేత వైవీ సుబ్బారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి మేలు జరగాలంటే హైదరాబాద్ నగరం మరి కొంతకాలం ఉమ్మడి రాజధానిగా ఉండాలనేది తమ ఆలోచన అని పేర్కొన్నారు. విశాఖ రాజధాని కార్యసాధన పూర్తయ్యే వరకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కొనసాగితేనే బాగుంటుందని వైవీ సుబ్బారెడ్డి అభిప్రాయపడ్డారు. ఎన్నికలు ముగిశాక సీఎం, వైసీపీ నాయకత్వం దీనిపై చర్చిస్తారని వెల్లడించారు. రాజధాని కట్టకుండా ఐదేళ్ల పాటు తాత్కాలికం పేరుతో టీడీపీ కాలయాపన చేసిందని విమర్శించారు.

## మళ్ళీ జగనన్నే ముఖ్యమంత్రి

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ సచివాలయం, 21 లక్షలుతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్, గౌర్రిబంధ గ్రామంలో 25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, 21 లక్ష తో నిర్మించిన హెల్త్ క్లినిక్ సెంటర్, చిన్న కిట్టలపాడు, మాలువ లో హెల్త్ క్లినిక్ సెంటర్, రైతు భరోసా కేంద్రాలనుప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ జోనల్ ఇన్చార్జ్ ధర్మాన కృష్ణ చైతన్య, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు వరదు వంశీకృష్ణ ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## 2024లో వన్స్‌మోర్ అనేందుకు ఉత్తరాంధ్ర సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏపీ అభివృద్ధి కోసం సీఎం జగన్ పరితపిస్తున్నారని, విశాఖను ఒక అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని, అందుకే ఉత్తరాంధ్ర ప్రజలు జగన్‌కు నీరాజనాలు పడుతున్నారని కొనియాడారు. అందుకు ఉదాహరణే ఇటీవల భీమిలిలో జరిగిన సిద్ధం సభ అని చెప్పుకొచ్చారు.

**వారి కబ్జాలు చూడరా?**

మొన్నటి సిద్ధం సభను చూసే టీడీపీ నేతలు విశాఖపై విషం కక్కుతున్నారని వరుదు కల్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే పచ్చపత్రికల్లో వారికి అనుకూలంగా వార్తలు రాయించుకుంటున్నారని ఆరోపించారు. విజయవాడ, విశాఖ ప్రాంతాల్లో కార్యాలయాలు అద్దెకు తీసుకుని మరీ భూకబ్జాలకు పాల్పడుతున్నారని, విశాఖలో ఆ పార్టీ నేతలు ఎంతగా కబ్జాలకు పాల్పడ్డారో అందరికీ తెలుసునన్నారు. ఏకంగా 2,500 ఫిర్యాదులు గత ప్రభుత్వ హయాంలో ఒక్క విశాఖ ప్రాంతం నుంచే పోలీసు శాఖకు అందాయంటే..అప్పట్లో ఆ నేతల భూకబ్జా అరాచకాలు ఎంతగా ఉండేవో అందరూ తెలుసుకోవచ్చన్నారు. విశాఖ జిల్లాలో వైసీపీ అధికారంలోకి వచ్చాక 430.58 ఎకరాల ప్రభుత్వ భూముల్ని కాపాడామని కల్యాణి వివరించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు, ఇన్ఫోసిస్, ఇనార్బిట్ మాల్, అదానీ డేటా సెంటర్ లాంటివి విశాఖకు వచ్చింది వైసీపీ వచ్చాకేనని టీడీపీ నేతలు తెలుసుకోవాలన్నారు. ఏళ్లుగా పరిష్కారం లేకుండా దిక్కుతోచని స్థితిలో ఉన్న ఉద్దానం కిడ్నీ వ్యాధి బాధితులకు జగనన్న ఒక భరోసానిచ్చి ప్రత్యేక ప్రాజెక్టుతో వారికి శాశ్వత పరిష్కారం చూపారని, రూ.700 కోట్లతో తాగునీటి పథకాన్ని తేవడంతో పాటు మరో రూ.85 కోట్లతో 200 పడకల ఆస్పత్రి, క్యాన్సర్ రీసెర్జీ సెంటర్‌ను తీసుకొచ్చి ఉద్దానం ప్రాంత ప్రజలకు ఒక శాశ్వత పరిష్కారం చూపించారని కొనియాడారు

## రథసప్తమి వేడుకలకు రాజుపాలెం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

కనకదుర్గ అమ్మవారి ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ సహకారంతో ప్రముఖ బిల్డర్ కాంద్రేగుల నాయుడు ఆర్థిక సహకారంతో మూడు లక్షల రూపాయలతో శ్రీ సూర్య భగవాన్ క్యూ కాంప్లెక్స్ లు ఐరన్ తో నిర్మించడమైనదన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, మధ్యాహ్నం అన్నదానం, పలు సంస్కృతి కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తామని అయన తెలియజేశారు. ఈనెల 14 బుధవారం ఉదయం ఆలయ అర్చకులు దొడ్డిపట్ల కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ ఉష పద్మిని చాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి కళ్యాణం జరుగుతుందని, సాయంత్రం స్వామి వారికి భక్తులు సహకారంతో సారి ఊరేగింపు జరుగుతుందని తెలియజేశారు.

## విశాఖకు కొత్తగాముగ్గురు డీఎస్పీలు

### 30మంది డీఎస్పీలకు బదిలీ-ఉర్వులు జారీ చేసిన ఏపీ డీజీపీ

విశాఖపట్నం , ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్:ఏపీ వ్యాప్తంగా 30మంది డీఎస్పీ/ఏసీపీలకు బదిలీ అయ్యాయి. ఈ మేరకు ఏపీ డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

1విశాఖ టాస్క్‌ఫోర్స్ ఏసీపీగా సీహెచ్‌సీవీ ప్రసాదరావు2 అనకాపల్లి ఎస్బీ డీఎస్పీగా బి. అప్పారావు. 3 విశాఖ సిటీ క్రైం జోన్-2 ఏసీపీగా సీహెచ్ శ్యామలరావు4 విశాఖ సిటీ నార్త్ ఏసీపీగా బి. సునీల్క్ష

# భయమనేది మా బ్లడ్‌లోనే లేదు

### టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

పాతపట్నం, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్: బాంబులకే భయపడని కుటుంబమని బయమనేది మా బ్లడ్ లోనే లేదాని అలాంటిది ఈ అనీ పనికిమాలిన కేసులకు భయపడతామా? తమ్ముళ్ళూ అని తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. పాతపట్నంలో జరిగిన శంఖారావ సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. లోకేష్ అంటే జగన్ బయపడుతున్నాడని జగన్ ఒక ప్రిజనరి అని చంద్రబాబు అంటే విజనరి అని ఈ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై చర్చకు సిద్దమా? అంటూ పాతపట్నం సభా వేదిక నుండి జగన్ కు సవాల్ విసిరారు. మా నమ్మకం నువ్వే జగన్ అంటూ బోర్డులు పెడుతున్నారు.. నీ సొంత చెల్లెల్లే నిన్ను నమ్మటం లేదుని కౌంటర్ వేశారు. జగన్ చెప్పేవన్నీ అసత్యాలేనని జగన్ ఎప్పుడు నిజం చెప్పిన తల వేయి ముక్కలు అవుతుందని విమర్శించారు. రోజుకు ఒక మోసం, అబద్ధం చెప్పడమే జగన్ పనని ఎన్నికల ముందు జగన్ తియ్యగా మాటలు చెబుతూ మహిళలకు ముద్దులు పెడుతూ తిరిగాడు అధికారం లోకి వచ్చిన తరువాత ప్రజలను మోసం చేసి నిత్యావసర వస్తువుల పైన అధిక రేట్లు పెంచి బాదుడే బాదుడు చేస్తున్నాడని గుర్తు చేశారు. టీడీపీ, జనసేన ప్రభుత్వం ఖచ్చితంగా ఈసారి వస్తుందని రాగానే ఏటా జాబ్



క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. నిరుద్యోగులు అధైర్యపడవద్దుఅని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని జాబు వచ్చేంతవరకు మీకు నెలకి ?3,000 నిరుద్యోగ భృతిని అందిస్తామని. రెండు నెలలు ఓపిక పట్టండి అనీ రెడ్ బుక్ చూపిస్తూ ఏ ఒక వైసీపీ నాయకుల్ని వదలమని అందర్నీ జైలుకు పంపించడానికి సిద్ధమని. అలాగే టిడిపి నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ మీలో ఎవరి మీదైతే ఎక్కువ కేసులు ఉంటాయో వాళ్లకి ముఖ్యమైన నామినేటెడ్ పదవులు ఇస్తానని టిడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఉద్రేకంగా మాట్లాడారు. ఈ శంఖారావం సభకు నియోజకవర్గ ఐదు మండలాల నుండి 4000 మంది కార్యకర్తలు హాజరయ్యారు.

## ఆరోపణలు చేస్తా శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటా..

### పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, ఫిబ్రవరి 13,మేజర్‌న్యూస్: పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన శంఖారావం సభలో నారా లోకేష్ అ సందర్భంగా మాట్లాడుతూ మర్యాద లేకుండా ఆరోపణలు చేస్తూ ముఖ్యంగా పాతబట్టి నియోజకవర్గం లో ఏ ఊరు ఎక్కడ ఉందో పాతపట్నం చరిత్ర ఏమిటో తెలియని నారా లోకేష్ కలమట వెంకటరావు రాసిన స్క్రిప్ట్ ని చదువుతూ మాట్లాడిన మాటలు అసంధర్భంగా ఉన్నాయని పాతపట్నం నియోజకవర్గ ప్రజల మర్యాదలను భూసాపితం చేశారు నారా లోకేష్ కలెక్షన్ కోసం అవినీతి కోసం మాట్లాడడం ఆ సందర్భంగా ఉందని 2011 తలసరి ఆదాయం ప్రకారం జిడిపి గ్రోత్ అత్యంత తక్కువ అని 2019 2024 ఈ 56 నెలల పాలనలో ప్రజాసంక్షేమమే పరమావధిగా జన రంజికపాలనందించిన జగన్మోహన్ రెడ్డి పాలనలో తేడాలను చర్చించడానికి మేము సిద్ధం మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు చంద్రబాబు పాలనలో ప్రజలకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందెయో ఈరోజు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి రూపా అవినీతి లేకుండా సంక్షేమ పాలన అందిస్తున్నామని మీ పాలనలో జన్మభూమి కమిటీలు దోచుకున్నాయని ఇక్కడ ఏ వైసీపీ కార్యకర్త కూడా దోచుకోలేదని ప్రతిదీ ప్రజల అకౌంట్లోనే వేశామని దీనికి పై చర్చించడానికి మీ సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు మీరు చేసిన ఆరోపణలు ఒక్కటైనా రుజువు చేయగలరా? మీరు మాట్లాడిన మాటలు తప్పని దేన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నానని మీరు మాట్లాడే భాష మీకు నేను సవాల్ విసురుతున్నాను మీరు ఒక్క ఆరోపణ గాని రుజువు చేయగలిగితే పూర్తిగా రాజకీయాలనుంచి వైదొలుగుతానని స్పష్టం చేశారు ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదవడం కాదని పాతపట్నం నియోజకవర్గంలో వైఎస్‌ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయో మీరు వస్తే నేను చూపిస్తానని సవాల్ విసిరారు మీ నాన్నగారి పరిపాలనలో 47 రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిని చెప్పుకుంటూ ఉంటారే 2014 నుంచి కాకుండా 175 నియోజకవర్గాల్లో మీ పాలనలో ప్రజల్ని ఎలా మోసం చేశారో గుర్తు తెచ్చుకోవాలని ప్రజలకు అందవలసిన సంక్షేమ పథకాలు నేరుగా మీ జన్మభూమి కమిటీ మర్చిపోయారా మీరు మరిచిపోయిన ప్రజలు మర్చిపోలేదే మీ నాన్నగారి పాలనలో విద్యావ్యవస్థ ఎలా ఉండేది ఈరోజు ఎలా ఉంది ఆ రోజు ఎంతమందికి మీరు ఫీజు రియంబర్స్మెంట్ ఇచ్చారు ఈరోజు మా ప్రభుత్వంలో ఎంతమంది ఫీజు రీఎంబర్స్మెంట్ ఇస్తున్నాం చర్చించడం పక్క ఆధారాలతో మేము రుజువు చేసి చూపిస్తాం ఎక్కడ ఒక్క రూపాయి అవినీతి లేకుండా ప్రజా సంక్షేమమే పరమావధిగా పరిపాలిస్తున్న జగన్మోహన్ రెడ్డిని విమర్శించడం మీ దిగజారు తనానికి నిదర్శనం మీ నాన్నగారి పర్వతాలలో ప్రభుత్వ పాఠశాలలన్నీ మూత పడిపోతే ఈరోజు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో కార్పొరేట్ స్కూల్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసి చూపిస్తామని అది మీ కళ్ళు కనిపించడం లేదా అని ప్రశ్నించారు ఎంతసేపు మీరు కార్పొరేట్ కొమ్ముకాశారే తప్ప సామాన్య ప్రజల కష్టాలు ఏ రోజైనా పాలు పంచుకున్నారా ఈరోజు అధికారం లేకపోయేసరికి మీకు అన్ని కనిపించాయా 2014 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి కాళ్లు పట్టుకొని ఎమ్మెల్యేగా గెలిచిన కలమట వెంకటరమణ ఈరోజు అవాహకులు చవాకుల వాగుతున్నాడు ఆరోజు తెలుగుదేశంలో పార్టీ టిక్కెట్ ఇవ్వలేదే ఎందుకు ఇవ్వలేకపోయారు, ఆయన మోసగాడనే కదా, వైఎస్‌ఆర్‌సిపి భిక్షతో ఎమ్మెల్యే అనే హోదా పొందిన కలమట కన్నతల్లి లాంటి పార్టీని వెన్నుపోటు పొడిచి నమ్మకద్రోహం చేసిన కలమట ఈరోజు ఏదో పునీతుడా పాతపట్నం నియోజకవర్గం ప్రజల నమ్మకాన్ని వెన్నుపోటు పొడిచి స్వార్థ ప్రయోజనాల కోసం నియోజకవర్గ ప్రజల రక్తాన్ని పీల్చుకుతున్న కలమట పార్టీ మారి ఆయన దోచుకున్న సంపదలో ఆయన హయాంలో వంశధార నిర్వాసితుల డబ్బు దోచుకున్న సంగతి తెలియదా ఇందులో మీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చంనాయుడుకి వాటాలు చంద్రబాబు నాయుడుకి వాటాలు ముట్టే సరికి అనేసరికి కలమట నీతిపరుడా అందుకే 2019లో ప్రజలు ఇక్కడ కలమట వెంకటరమణ ఆంధ్రప్రదేశ్లో నారా చంద్రబాబుని తుక్కుతుక్కుగా ఓడించారని అది మీరు మరిచిపోతే ఎలా అని ఆమె గుర్తు చేశారు. ఒక మహిళ నేను కూడా చూడకుండా నోటికొచ్చినట్టు తిడుతున్న కలమట ఆయనకు వంతు పాడుతున్న నారా లోకేష్ మీరా మహిళల గురించి మాట్లాడేది మహిళలను గౌరవించలేని మీరు మహిళల మనోభావాలు దెబ్బతీస్తున్న మీరు ప్రజలకు ఏం చేస్తారు ఈరోజు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి సంక్షేమ పథకం మహిళలకు అందుతున్నాయని మీ ప్రభుత్వ పాలనలో ఎంతమంది మహిళలు చెప్పగలరా అంటూ ఘాటుగా విమర్శించారు ఖబడ్దార్ ఇలాంటి అవార్కులు సేవకులు పెడితే సరైన సమాధానం 2019లో తెలియజేస్తామని ప్రజల దీనికి సిద్ధంగా ఉన్నారని ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని మహిళను గౌరవించాలని నారా లోకేష్ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీసీ బ్యాంకు డైరెక్టర్ మిర్యాబెల్లి శ్యాం సుందరావు వైసిపి మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎస్ ఎం ఎ డైరెక్టర్ వెంకటరమణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు అప్పన్న ఎఎంసి వైస్ చైర్మన్ తాతయ్య మాస్టారు, పనుకు మోహన్ చేనేత రాష్ట్ర డైరెక్టర్ మంచు చంద్రయ్య ఎంపీపీ దొర సావిత్రమ్మ గేదెలు సూర్యం వైసిపి సీనియర్ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

## కనకమ్మ ఈవోగా శ్రీనివాసుల రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రాంబాబు, ఇతర సిబ్బంది శ్రీనివా సుల రెడ్డికి సాదర స్వాగతం పలికారు. పుష్ప గుచ్చాలు అందజేసి అభినందించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం తీర్థప్రసాదాలు అందజేశారు. ఇదిలా ఉంటే ఇక్కడ ఇన్‌చార్జి ఈవోగా వ్యవహరించిన ఎస్.శిరీష విశాఖ దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ స్థానానికి వెళ్లిపోయారు. ఆమె హయాంలో కనక మహాలక్ష్మి ఆయల ప్రతిష్టను పెంచారు. ఆలయ ఆదాయాన్ని గణనీయంగా రాబట్టారు. ఆలయ సౌకర్యాలతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూశారు.

## విద్యపై ఖర్చు భవిష్యత్ తరానికి పెట్టుబడి

(మొదటి పేజీ తరువాయి)

ఇంటర్నషిప్ కోసం ప్రముఖ కంపెనీలతో ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఇంటర్నషిప్ కాలంలో విద్యార్థులకు స్టైఫండ్ కూడా వస్తుందన్నారు. ఈ రెండు కార్యక్రమాలను ఈ నెల 16న ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని మంత్రి వెల్లడించారు. విద్యాసంస్థల్లో పూర్తి స్థాయి సదుపాయాలు కల్పించడంతోపాటు అవసరమైనంతమంది ఉపాధ్యాయులు, అధ్యాపకులను కూడా నియమిస్తున్నామని చెప్పారు. దీనిలో భాగంగానే సుమారు 2,200 ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అధ్యాపకుల ఖాళీల భర్తీ చేపట్టామన్నారు. జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయాన్ని ప్రపంచస్థాయి యూనివర్సిటీగా తీర్చిదిద్దాలని, అందుకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, విజయనగరం జిల్లాను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి జరుగుతోందన్నారు. జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయం, ప్రభుత్వ వైద్య కళాశాల, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంతోపాటు బాటు మరెన్నో ఉన్నత విద్యాసంస్థలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయన్నారు. ఉత్తర కోస్తా జిల్లాలకు విజయనగరం విద్యాకేంద్రంగా మారిందని పేర్కొన్నారు. కళలకు రాజధానిగా బాసిల్లుతోందన్నారు. జిల్లాలో నైపుణ్య శిక్షణకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు. జెఎన్‌టియుజివి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, మంత్రి బొత్స సహకారంతో 2007లో ఏర్పాటైన జెఎన్‌టియుకె, అంచెలంచెలుగా అభివృద్ధి చెంది, మళ్లీ మంత్రి సహకారంతోనే 2022లో విశ్వవిద్యాలయంగా రూపుదాల్చిందని చెప్పారు. యూనివర్సిటీలో ప్రస్తుతం 1668 మంది విద్యార్థులు ఉన్నారని, వీరిలో 1546 మంది హాస్టల్‌లోనే ఉండి చదువుకుంటున్నారని చెప్పారు. బాలుర కోసం మరో హాస్టల్‌ను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. యూనివర్సిటీ నుంచి జాతీయ రహదారి వరకు సుమారు రూ.5కోట్ల ఖర్చుతో డబుల్ రోడ్డు, ఎడి ఆడిటోరియం, ఎగ్జామినేషన్ హాలు, వాటర్ ట్యాంకు పనులు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. విశ్వవిద్యాలయం అభివృద్ధిలో మంత్రి బొత్స సహకారం మరువలేనిదని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో జెఎన్‌టియుజివి రిజిస్ట్రార్ డాక్టర్ జయసుమ, ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీకుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.గురునాథ్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు బి.రాజేష్, డి.వెంకటరావు, డాక్టర్ ఎం.శశిభూషణరావు, ఇతర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# జగన్ రెడ్డి పాలనలో రైతన్నకు దగా

**- మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు**
**- దేవరాపల్లి మండలంలో పాదయాత్ర ప్రారంభం**
**- టిడిపి నేతలకు గ్రామాల్లో అపూర్వ స్వాగతం**



దేవరాపల్లి, ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాలనలో రైతన్నలను పూర్తిగా దగా చేశారని తెలుగుదేశం పార్టీ మాడుగల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పి.వి.జి. కుమార్, అన్నారు. దేవరాపల్లి మండలంలోని మంగళవారం బోయిలకింతాడ గ్రామంలో బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలిగొట్ల, తిమిరాం, వాకపల్లి, వెంకటరాజుపురం, గరిశింగి గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఈ గ్రామాలకు వెళ్లేందుకు పార్టీ శ్రేణులతో పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాలలో మహిళలు హారతి పట్టి స్వాగతం పలికారు. ఈ గ్రామాలలో పర్యటించి స్థానిక సమస్యలను ప్రజలకు వివరించారు. బోయిలకింతాడ చెరుకు కాటా వద్ద బైఠాయించి వైకాపా ప్రభుత్వం లో గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు పూర్తిగా అన్యాయం చేసిందని మునిపెన్నడు రైతుకు ఇంత కష్టం లేదని అన్నారు. రైతు కష్టం తెలియని ఈ వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని ప్రభుత్వం పై వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం పాదయాత్రగా కలిగొట్ల గ్రామం చేరుకొని గ్రామంలో పర్యటిస్తుండగా ఓ ఇంటి వద్ద పిండి వంటలు వద్ద కూర్చుని పిండి వంటలు తయారు చేశారు. అక్కడున్న మహిళలతో ప్రభుత్వంలో జరిగిన మంచి చెడులను అడిగి తెలుసుకున్నారు. ఈ గ్రామానికి సమీపంలో ఉన్న శారదా నదిపై అసంపూర్తిగా నిలిచిపోయి ఉన్న వంతెనపై స్థానిక మంత్రి బూడికి ఎందుకు శ్రద్ధ లేదని, ఈ గ్రామానికి సమీపంలో ఉన్న మంత్రికి ఈ అసంపూర్తి అభివృద్ధి పని కనిపించడం లేదా.. అంటూ మంత్రి బూడి ముత్యాలనాయుడు పనితీరును విమర్శించారు. అక్కడి నుంచి పాదయాత్రగా చేరుకొని, తిమిరాం మార్కెట్ యార్డ్ ను పరిశీలించారు. ఎక్కడ వేసిన గొంగలు అక్కడే అన్న చందంగా ఏది అభివృద్ధి అంటూ ప్రభుత్వం పై విమర్శనాస్త్రాలు స్పందించారు. వాకపల్లి గ్రామంలో వైసిపి పార్టీ చెందిన కొట్యాడ కొండబాబు, పెంటకోట అప్పలనాయుడు, పెనగంటి సన్నమ్మ, దోగ్గ లక్ష్మి కార్యకర్తలు తెదేపా పార్టీలో చేరారు. మధ్యాహ్నం భోజనం అనంతరం వెంకటరాజుపురం, రాత్రికి గరిశింగి గ్రామంలో పార్టీ శ్రేణులతో భారీ ఎత్తున సమావేశం ఏర్పాటు చేసి గవిరెడ్డి, పి.వి.జి మాడుగుల నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ అని ప్రభుత్వ పనితీరును ప్రశ్నించారు. తెదేపా కార్యకర్తల్లో రానున్న ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి శెరఖాన సూర్యనారాయణ, పోతల పాత్రునాయుడు, బండారు రామారావు, తమడాన ప్రసాదరావు, దోగ్గ నాయుడు, జూరెడ్డి రాము, చల్లా నానాజీ, రాయపురెడ్డి ఈశ్వరరావు, చింత సాంబమూర్తి, కోమార బాబురావు, కర్రి నాయుడు, సోమిరెడ్డి గోవింద, పూడి సత్యారావు, పార్టీ నాయకులు, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు

## కొర్రాలో వైద్య శిబిరం



దుంబ్రిగుడ మేజర్ న్యూస్ :-మండలంలోని కొర్రా పంచాయతీ కేంద్రంలో మంగళవారం ఫ్యామిలి పిజీషియన్ కార్యక్రమంతో ఇంటింటికి వైద్య సేవలను సిబ్బంది అందించారు. సాధారణ వ్యాధు లు, జ్వరాలతో ఉన్న బాధితులకు రక్తపరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి రాంబాబు గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక వైద్య సేవలను అందించారు. రక్తహీనత బారిన పడకుండా ఉండేందుకు అవగాహన కల్పించారు. ఆరోగ్యకర పోషకాహారాన్ని గర్భిణులు, బాలింతలు తీసుకోవాలని సూచించారు. జలుబు, దగ్గు, జ్వరం ఉంటే ఆశా కార్యకర్తను సంప్రదించి వైద్యం పొందాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తీసుకుంటే వ్యాధులు దరిచేరవని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ రత్నమ్మ, హెచ్వీ పద్మ, హెల్త్ అసిస్టెంట్ లోవరాజు, ఏఎన్ఎం సుశీల తదితరులు పాల్గొన్నారు.

### అనకాపల్లి క్యాడర్‌తో భరత్‌కుమార్
## పరిచయ కార్యక్రమాలు



అనకాపల్లి, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్: అనకాపల్లి నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ మంగళవారం అనకాపల్లిలో పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. తుమ్మపాల గ్రామంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో క్యాడర్ పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే తుమ్మపాల గవరపేట వీధిలో వెలిసిన మరిడిమాంబ అమ్మవారి ని దర్శించుకొని ఆలయ కమిటీ సభ్యులకు 50,000/-రూపాయలు విరాళాన్ని అందించారు. అనకాపల్లి 81 వా వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య- రాంబాబు అధ్యక్షతన కార్యకర్తల పరిచయ కార్యక్రమంలో పాల్గొని బూత్ కమిటీల గురించి చర్చించారు. అనకాపల్లి రింగ్ రోడ్డులో గల వైస్సార్సీపీ పార్టీ ఆఫీసులో అనకాపల్లి జిల్లా వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ తో పట్టణ నాయకులు, కార్యకర్తలతో బూత్ కమిటీలు ఏర్పాటు గురించి సమావేశం అయ్యారు. అనకాపల్లి పార్టీ ఆఫీసులో పట్టణ నాయకుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ రామ సమేత శ్రీ సత్యనారాయణ స్వామి వారి రథసప్తమి మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నాటుసారా తరలిస్తున్న వ్యక్తిను
## స్తానిక పోలీసులు అరెస్ట్



జి.మాడుగుల మేజర్ న్యూస్ ఫిబ్రవరి 13.నాటుసారా తరలిస్తున్న వ్యక్తి ను స్తానిక పోలీసులు మంగళ వారం అరెస్ట్ చేశారు.ఎస్సై శ్రీనివాస రావు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. మండల.కేంద్రంలో మంగళ వారం వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఒక క్యాన్ తో నడిచి వెళ్తున్న వ్యక్తిని ఆపి ప్రశ్నించగా నాటు సార్ తరలిస్తున్నట్లు తెలిపాడు.దీంతో అక్కడికక్కడే ఆ వ్యక్తిని అదుపు లోకి తీసుకొని సారాను సీజ్ చేసి అతనిపై పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసినట్టు ఎస్సై శ్రీని వాస్ రావు తెలిపారు.అరెస్ట్ చేసిన వ్యక్తి ది బి.బాలు గాంధీ నగర్ గ్రామంగా ఆయ న తెలిపారు.ఇతని వద్ద నుండి 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

## లైటింగ్‌తో కళకళలాడనున్న జాతీయ రహదారి

### ఎంపీ సత్యవతికి కృతజ్ఞతలు తెలిపిన వైకాపా నాయకుడు వీసం



నక్కపల్లి, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్: జాతీయ రహదారి ప్రయాణి కులతో పాటు రహదారి ఆనుకొని ఉన్న ప్రధాన గ్రామాల ప్రజలు చిరకా ల కోరికను అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బిశెట్టి సత్యవతి నెరవేర్చారు. రానున్న కాలంలో పాయ కరావుపేట నియోజ కవర్గం నక్కపల్లి మండలం దేవవరం శివారు ఒడ్డిమట్ట జాతియ రహదారి మొదలుకొని ఎస్ రాయవరం మండలం పెనుగొల్లు, ధర్మవరం వరకు సెంట్రల్ లైటింగ్ మంజూరు అయింది. ఇప్పుడు ప్రధాన గ్రామాల సెంటర్లో లైటింగ్లతో సెంట్రల్ కళకళలాడను న్నాయి. ఈ మేరకు ఇంత పెద్ద కార్యక్రమాన్ని పాయకరావుపేట నియోజక వర్గం మంజూరు చేసిన పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బిశెట్టి సత్యవతికి రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లా డుతూ 138 లైట్లు వరకు ప్రధానమైన నక్కపల్లి, గోకులపాడు, వేంపాడు టోల్ ప్లాజాతో పాటు అన్ని ప్రధాన రహదారి సెంటర్స్లో ఈ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయనున్నారని చెప్పారు. ఒడ్డిమెట్ట, ఉద్దండపురం, వేంపాడు, టోల్ ప్లాజా,కాగిత, వెదుళ్ళ పాలెం, నక్కపల్లి,నాకపల్లి ఉపమాక సెంటర్, గోకులపాడు , పెనుగొల్లు, ఇంతటి గొప్ప కార్యక్రమానికి ఎంపీ సత్యవతి నిధులు మంజూరు చేసినందుకు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు నివారణకు ఈ లైటింగ్ సిస్టం ఎంతో ఉప యోగపడుతుందని రామకృష్ణ అన్నారు. భవిష్యత్తులో ఒడిమెట్ట మొదలుకొని జాతీ య రహదారి పెనుగొల్లు వరకు ఈ లైటింగ్ వల్ల ఉందని అన్నారు.

## చోడవరంలోపాడి రైతులకు ఉలెన్ బ్లాంకెట్స్ పంపిణీ

**యువత స్వయం సంవృద్ధి సాధించేందుకు**
**డైరీ ఫార్ములపై దృష్టి సారించాలి**
**విశాఖ డైరీ డైరెక్టర్- దాడి పవన్ కుమార్**



చోడవరం ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్- చోడవరం విశాఖ డైరీ బీసీసీ యూనిట్ పరిధిలో16,904 ఉలెన్ బ్లాంకెట్స్ ను విశాఖ డైరీ డైరెక్టర్ దాడి పవన్ కుమార్ చేతుల మీదుగా పాడి రైతులకు పంపిణీ చేశారు. మొత్తం 37 సెంటర్లలో5703 సుఖీభవ కార్డు అర్హత కలిగిన పాడి రైతులకు వీటిని మంగళవారం పంపిణీ చేశారు. మండలంలోని అంబేరుపురం, పిఎస్ పేట, బంగారమ్మ పాలెం, అంకుపాలెం, శ్రీ రామపట్నం, బెన్నవోలు గ్రామాలలో పాడి రైతులకు పవన్ కుమార్ ఉలెన్ బ్లాంకెట్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశాఖ డైరీ పాడి రైతులకు అందిస్తున్న కార్యక్రమాలను ఆయన వివరించారు. పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి విశాఖ డైరీ ఎంతో కృషి చేస్తుందని, యువత ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు డైరీ ఫార్ముల పై దృష్టి సారించి తద్వారా ఉపాధి పొందాలని సూచించారు. అలాగే పాడి రైతులు పాల దిగుబడి సాధించేందుకు మేలైన జాతి పెంపకం, పశుపోషణపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు.అలాగే అర్హత ఉన్న ప్రతి ఒక్కరు సుఖీభవ కార్డులు చేసుకోవాలని, త ద్వారా విశాఖ డైరీ అందిస్తున్న సేవలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా డిప్యూటీ మేనేజర్ జి రాము, సూపర్వైజర్ రమణ, ఆయాపాల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు ,సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకర సమాజమే ఆరోగ్య సురక్ష లక్షం



జామి ఫిబ్రవరి13,మేజర్‌న్యూస్: ఆరోగ్యకర సమాజమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని జామి వైద్యాధికారి డా. ఎన్.నాగ శ్వేత అన్నారు. జామి మండలంలో ఆర్.బి.పురం గ్రామ సచివాలయంలో, రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను మంగళ వారం నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరము లో స్థానిక వైద్యాధికారి డా.ఎన్.నాగ శ్వేత, స్త్రీ వ్యాధి నిపుణురాలు డా. ఎ.వి.ఎస్.ఉషారాణి, ఎముకల వ్యాధి నిపుణులు డా. బి.ఎస్.వి.ప్రసాద్ పాల్గొని 232 మంది రోగులకు తనిఖీలను నిర్వహించారు. రోగులకు ఆరోగ్య , కంటి తనిఖీలు నిర్వహించి, మందులను పంపిణీ చేసారు.ఆరోగ్య శిబిరంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్.అనిల్ ప్రేమ కుమార్, గ్రామ సచివాలయం కార్యదర్శి బోని సన్యాసి నాయుడు, సి.హెచ్. ఓ.ఫ్లారెన్స్, హెచ్.వి.భవాని, ఎ.ఎన్.ఎమ్.లు, ఎమ్.ఎల్.హెచ్.పి.లు, ఆరోగ్య సహాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

**- ఏఐటియుసి వినతి**



అనకాపల్లి, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్: జిల్లాలో వివిధ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు 26 వేలు కనీస వేతనం చెల్లించాలని జిల్లా పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి గని శెట్టి ఏసుదాసు , ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ వై .ఎన్.భద్రం, రెడ్డిపల్లి అప్పలరాజు మంగళవారం అనకాపల్లి జిల్లా పంచాయతీ అధికారిణి శిరీష రాణికి వినతిపత్రం అందజేశారు.నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరగడంతో అతి తక్కువ జీతంతో కుటుంబాలు పోషణ భారమై తీవ్ర సంక్షోభంలో ఉన్న వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన విధంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి వీరందరికి పర్మినెంట్ చేయాలని వారు కోరారు. జిల్లాలోని అనేక పంచాయతీల్లో బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని, అలాగే ప్రతినెల 1వ తేదీ కల్లా జీతాలు ఇచ్చేలా చూడాలని ఆమెను కోరారు. పంచాయితీ కాంట్రాక్ట నుఇతరులకు కాకుండా పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకే కాంట్రాక్టులు అప్పజెప్పాలని వారు పంచాయతీ అధికారిని కోరారు. అనారోగ్యం పాలైన పారిశుద్ధ్య కార్మికులకు అధికారులు భరోసా ఇచ్చి పంచాయితీలుండి గాని, ప్రభుత్వం నుండి గానిఆర్థిక సహాయం అందించేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, చెవిటినేస్తాలు, ఈశ్వర్ రావు, పి నాగేంద్ర, ఏ నాగేశ్వరరావు, పి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు

## జోరు గాసాగుతున్న ప్రకృతి వ్యవసాయ కూరగాయలు



గుర్ల,:-ఫిబ్రవరి 13 (మేజర్ న్యూస్ )గుర్ల మండలం హెడ్ కోర్టర్ లో ప్రకృతి వ్యవసాయ కూరగాయలు మండలం కేంద్రం లో స్టాల్ లలో జోరు గా అమ్ముడు పోతున్నాయి. వివిధ రకాల ఉద్యోగులు సహజ సిద్ధం గా పండించే కూరగాయలు ఆరోగ్యం నకు మంచిది అని చాలా మంది కొనుక్కో వెళ్తున్నరు.సహజ సిద్ధం గా పండే పంటలు మనిషి ఆయుష్ పెరుగుతుంది కనుక మండలం లోనే ఎంపీడీఓ సిబ్బంది ఇతర సిబ్బంది అందరు కొనుటకు తెగ తొందర పడుతున్నారు. ఈ కార్యక్రమం లో వెలుగు ఏపీఎం పి. నారాయణ రావు ఎఫ్ పి ఓ భారతి సీసీ లు ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలుఐ సి ఆర్ పి పి రాజేశ్వరి కే. సంతోషి పాల్గొన్నారు.

## గిరిజన హక్కులపై చిత్తశుద్ధి లేని వైసిపి ప్రభుత్వం

**గిరిజనుల చట్టాలు, హక్కులు కోసం ఏడుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ కనీసం నోరు మెదపని వైనం**
**జీవో నెంబర్ 3 పై ప్రశ్నించని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ వారి పాలకవర్గం**
**నియోజకవర్గ ఆమ్ ఆద్మీ పార్టీ ఇన్ ఛార్జ్ ఎమ్మెల్యే అభ్యర్థి సోనారి గంగరాజు**



జి.మాడుగుల,ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్: వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన చట్టాలను హక్కులను తుంగలో తొక్కి గిరిజన వ్యవస్థను నిర్వీర్యం చేశారని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గ ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జ్ సోనారి గంగరాజు అన్నారు. మంగళవారం నాడు స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో నివసించే గిరిజనులకు గాని ఉద్యోగులకు రాబోయే భావితరాలైన విద్యార్థినీ విద్యార్థులకు ఈ వైసీపీ ప్రభుత్వం జీవో నెంబర్ 3 రద్దు చేసినప్పుడు ఆమోదం తెలిపి గిరిజనులకు ద్రోహం చేసిందని విమర్శించారు. మనను ఉన్న ఏడుగురు ఎస్టీ ఎమ్మెల్యేలు, ఒక పార్లమెంటు సభ్యురాలు, మిగతా ఎస్సీ కమిషన్ సభ్యులందరూ ఏమాత్రం నోరు మెదపకుండా ఆమోదం తెలపడంతో గిరిజనులకు ఎంతో నష్టం జరిగింది అన్నారు. మన ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరికి లాలూచీ పడిపోయి హక్కులు గాని చట్టాలు గాని మరిచిపోయి బినామీ వ్యవస్థకు కొమ్ముకాస్తున్నారని ఎప్పటికైనా గ్రామాల్లో ఉన్న ఉద్యోగులు విద్యావంతులు యువకులు ప్రశ్నించకపోతే రాబోయే భావితరాలకు మనం పూర్తిగా ద్రోహం చేసినట్లు అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి ప్రశ్నించే నైజం రావాలని గిరిజన హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షులు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఆదేశాలతో ఆ పార్టీ నుండి నేను పాడేరు నియోజకవర్గ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయుచున్నాను నాకు అన్ని ఉద్యోగ, వ్యాపార సంఘాలు ప్రతి మండల ప్రజలు మద్దతు పలుకుతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. చట్టసభల్లో మన గిరిజన హక్కులపై గళం వినిపించి ప్రజా సమస్యలు చట్టాలపై ప్రశ్నిస్తానని తెలిపారు. అలాగే గెలుపెద్యేయంగా పోటీ చేస్తాం.. మీ ఆశీర్వాదంతో విజయం వరిస్తుందని ఆకాంక్షించారు . గెలుపైన, ఓటమి అయినా గిరిజన హక్కుల కోసం చట్టాల కోసం నిరంతరం పోరాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి పరిరక్షణ మహిళా అధ్యక్షురాలు మొస్య నానమ్మ, జిల్లా ఆదివాసి మహిళా పరిరక్షణ కార్యదర్శి రూడి రమణమ్మ తదితరులు పాల్గొన్నా

## మెను అమల్లో రాజీ పడొద్దు



గుర్ల,,విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం మెను అమల్లో రాజీ పడకుండా జాగ్రత్త పడాలి అని వైస్ ఎంపీపీ తోట తిరుపతి రావు సూచించారు.మండలం లోని భూపలపురం గ్రామంలో ప్రాథమిక పాటశాల నుమంగలవరం ఆయన సందర్శించారు.హాజరు శాతాన్ని పరిశీలించారు విద్యార్థులకు అందిస్తున్న రాగి జావ ను రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు..పాటశాల విద్యార్థులకి అన్నీ రకాల మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు..విద్యాసంవత్సరం ప్రారంభం లోనే అన్నీ వసతులు సమకూర్చిన ఘనత జగన్ ప్రభుత్వానిదే అని కితాబు ఇచ్చారు

## మన జగనన్న పాలనలోనే గ్రామాలు అభివృద్ధి - ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

**- చింతపాక లో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్ ప్రారంభం.**
**- జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 322 మంది రోగులకు వైద్య పరీక్షలు**



బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్: మండలంలో చింతపాక గ్రామంలో మంగళవారం నూతన గ్రామ సచివాలయం భవనం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ గొలజాన శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సురక్ష కార్యక్రమంలో 322 మంది రోగులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వచించి సంబంధించిన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ మన జగనన్న పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. దీనికి ఉదాహరణ ప్రతి గ్రామంలో గ్రామ ప్రజలందరికీ జగనన్న పాలన అందుబాటులో ఉండే విధంగా రెండంతస్తుల నూతన గ్రామ సచివాలయం భవనం, రైతులకు ఎరువులు, విత్తనాలు అలాగే అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు అదే గ్రామంలో రైతు భరోసా కేంద్రం నిర్మించమని అన్నారు. గ్రామంలో ఎవరు అనారోగ్యంతో ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో ఫ్యామిలీ డాక్టర్ని నియమించి ఆయా గ్రామంలో హెల్త్ సెంటర్ ను నియమించామని అన్నారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థిని ఉన్నత చదువులు చదువుకోవాలని ఉద్దేశంతో ఇంగ్లీష్ మీడియాని ప్రవేశపెట్టామని అన్నారు. ఆయా స్కూల్ లను నాడు నేడు ద్వారా గా ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతి పేద విద్యార్థులు విద్య కోసం ఇబ్బంది కలగకూడదని ఉద్దేశంతో విద్యారంగంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నో మార్పులు చేశారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపడుతున్నామని తద్వారా గ్రామంలో ఎవరికైనా ఎటువంటి అనారోగ్యం కలిగిన వారికి ప్రభుత్వం వైద్యం అందుబాటులో ఉంటుందని అన్నారు. విద్యా, వైద్యం అలాగే రైతు రాజ్యం కోసం ఈ రోజు చింతపాక గ్రామంలో ఈ నూతన భవనాలను ప్రారంభించామని తెలిపారు. ఒక్క చింతపాక గ్రామంలోనే కాదు మండలంలో ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లను ప్రారంభించామని ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తెలిపారు. మన ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి మరియు సంక్షేమం కార్యక్రమాలు ఎంతో అద్భుతంగా కొనసాగుతున్నాయని అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ దాకవరపు నాగేశ్వర దేవి, జడ్పిటిసి దొండా రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు జోగా కొండబాబు, మండల సచివాలయాలు కన్వీనర్ కోరుకొండ అప్పలనాయుడు, మండలంలో ఉన్న అనేక గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



### కొరటాం మాజీ సర్పంచ్
## సుధను పరామర్శించిన ఎమ్మెల్యే



**తెర్లాం, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్:** కొ రటాం గ్రామ మాజీ సర్పంచ్ గుల్లిపల్లి సుధను బొబ్బిలి ఎమ్మెల్యే ఎస్ వి చిన అప్పల నాయుడు మంగళ వారం విజయనగరం ఓ ప్రైవేట్ ఆసుపత్రి కి వెళ్లి పరామర్శి శించారు. గతకొన్ని రోజులుగా అనా రోగ్యంతో బాధ పడుతున్న సర్పంచ్ సుధ వేగంగా కోలుకోవాలని ఆయురారోగ్యాలతో ఇంటికి క్షేమంగా తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన వెంట పలువురు ప్రజా ప్రతినిధి లు ఉన్నారు.

### జెఈఈ మెయిన్ ఫలితాల్లో
## శశి కళాశాల ప్రభంజనం

**భీమునిపట్నం, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయిలో జరిగిన జేఈఈ మెయిన్ ఫలితాల్లో శశి కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను శశి విద్యా సంస్థల వైస్ ఛైర్మెన్ మేకా నరేంద్ర కృష్ణ, అకాడమిక్ డైరెక్టర్ మేకా క్రాంత, అధ్యాపక బృందం అభినందించారు.

## ఓ.పి.ఎస్‌కు మద్దతు ఇచ్చిన
# వారికే ఉద్యోగుల మద్దతు
### రాజకీయ పక్షాల అధ్యక్షులకు పోస్ట్ కార్డు పంపిన ఉద్యోగులు



నరసన్నపేట, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్: ఓటు ఫర్ ఓపిఎస్ లో భాగంగా సిపిఎస్ ని రద్దుచేసి ఓ పి ఎస్ అమలు చేయాలని కోరుతూ పోస్ట్ కార్డుల ద్వారా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పక్షాల అధ్యక్షులకు ఉత్తరాలు రాసిన ఉద్యోగులు. అన్నీ రాజకీయ పార్టీలు రాబోయే ఎలక్షన్ మేనిఫెస్టోలో ఇది ఒక అంశం గా చేర్చాలని రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేన ,కాంగ్రెస్, అధ్యక్షులకు పోస్ట్ కార్డు క్యాంపెయిన్ నిర్వహించడమైనది. ఏ రాజకీయ పార్టీ ఓ పి ఎస్ అమలు చేస్తామని మానిఫెస్టోలో ఉద్యోగులకు హామీ ఇస్తే వారికే సంపూర్ణ మద్దతు ఇస్తామని వారే గెలుపు గుర్రాలుగా మిగులుతారని ఉద్యోగులు ఉద్యోగుల కుటుంబాల ఓట్లు గెలుపు ఓటమి నిర్ణయిస్తుందని, రాజకీయ పార్టీల అధ్యక్షులు నాయకులు ఇది గమనించాలని విజ్ఞప్తి చేస్తూ పోస్ట్ కార్డు క్యాంపెనింగ్ నిర్వహించిన ఉద్యోగ వర్గాలు. రాబోయే ఎన్నికల్లో ఎవరైతే లిఓ పి ఎస్‌లి అమలు చేస్తామని హామీ ఇస్తారో వారికే ఉద్యోగస్తుల ఓట్లు అని,ఖచ్చితంగా ఓపిఎస్ అమలు చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి డిమాండ్ చేశారు. అందులో భాగంగా కార్డు క్యాంపెయిన్ చేయడమైనది. ఈ క్యాంపైను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుసరాం పాఠశాల ఉపాధ్యాయులు బి రామారావు, ఎస్ సాయి రాజు, ఎ. అప్పలరాజు, శ్రీహరి ప్రసాద్, ఎం. మల్లేశ్వరావు, వి. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు
### జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్



శ్రీకాకుళం, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్: అర్హత ఉన్న జర్నలిస్టులకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ అన్నారు. మంగళవారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో ప్రభుత్వం జర్నలిస్టులకు అందజేస్తున్న హౌస్ సైట్స్ కు సంబంధించి జర్నలిస్ట్ హౌసింగ్ స్కీం జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎం.గణపతి రావు, ఆర్డిఓ సి.హెచ్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 535 లో ఉన్న అన్ని నిబంధనలను పాటించి అర్హత ఉన్న జర్నలిస్టులకు హౌసింగ్ సైట్స్ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లాలో అర్హత ఉన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు, ఫ్రీలాన్సర్స్, వెటరన్ పాత్రికేయులకు ప్రభుత్వ ఉత్తర్వులలో పొందుపరిచిన అర్హతలు, నిబంధనల ప్రకారం దరఖాస్తులు పూర్తి చేసిన వారికి హౌస్ సైట్స్ కేటాయిస్తామన్నారు. 5 సంవత్సరాల అక్రిడేషన్ అనుభవం కల్గిన వారిని కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ వారు గుర్తించి పంపిన ప్రాథమిక జాబితాను పరిశీలించిన అనంతరం తుది జాబితా మేరకు ఇంటి స్థలాలివ్వడం జరుగుతుందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్, విజయవాడ వారి కార్యాలయం నుంచి ప్రాథమిక వెరిఫికేషన్ జరిగి జిల్లాకు 326 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. జిల్లాకు వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశాల మేరకు సంబంధిత జాబితాలను ఆర్డిఓ / సబ్ కలెక్టర్ లకు పంపించి పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. అనంతరం అర్హత ఉన్న వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించేందు అవసరమైన స్థలాన్ని సేకరించాలని ఆర్డీవోలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జూమ్ ద్వారా టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, పలాస ఆర్డీఓ కార్యాలయ ప్రతినిధి హాజరైయ్యారు. కమిటీ సభ్యులు ఎఐఆర్ సీనియర్ రిపోర్టర్ ఎస్. జోగినాయుడు, ఎన్టివి స్టాఫ్ రిపోర్టర్ వి సన్యాసి నాయుడు, డిఐపిఆర్ఓ కె చెన్నకేశవ రావు, డిపిఆర్ఓ కె బాల మాన్ సింగ్, డివిజనల్ పిఆర్ఓ, ఎన్.రాజు, పిఆర్ఓ సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

17 సూర్య శ్రీకాకుళం

### సారిపల్లి ఆధ్వర్యంలో బలదలో
# ఉచిత కంటి వైద్య శిబిరం



కొత్తూరు, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్: కొత్తూరు మండలం బలద పంచాయితీ కేంద్రంలో మంగళ వారం వైసీపీ మండల కన్వీనర్ పర్యవేక్షణ లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ ఈ శిబిరం నిర్వహించారు.శిబిరానికి హాజరైన 97 మందికి కంటి పరీక్షలు చేయగా 23మందికి కాట్రాక్ట్ ఆపరేషన్లు చేయాలని నిర్ధారించారు. అప్తాలామిక్ అధికారి ఇప్పిలి జానకిరామయ్య ఆధ్వర్యంలో పరీక్షలు చేశారు.వీరికి పరీక్షలు చేసిన వెంటనే శంకర్ ఫౌండేషన్ ఆపరేషన్లు చేయడానికి తలలించారు. కరీదైన ఐ ఓ యల్ ఆపరేషన్ తో పాటు ఉచితంగా మందులు, ప్రయాణ ఖర్చులుతో సహాభోజన సదు పాయం కల్పిస్తామ్మన్నారు. గ్రామ సర్పంచ్ సారిపల్లి భారతి, క్యాంపు కోర్డినేటర్ త రామారావు యం యల్ యు పి సృజన ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చే లక్ష్యంతో అన్నా క్యాంటీన్: గొండు శంకర్



శ్రీకాకుళం, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారం ఉండేటప్పుడు ప్రతి పేదవాడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్ ఎత్తు వేయడంతో.. శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గొండు శంకర్ చంద్రబాబు నాయుడు పుట్టినరోజు నాడు ఏడు రోడ్డు జంక్షన్, మున్సిపల్ కార్యాలయం వద్ద అన్న క్యాంటీన్లు పున ప్రారంభించారు. నేటికీ 300 రోజులు కావస్తుంది. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు, కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహాలకు పూలమాల వేశి నివాలలు అర్పించి, నారా చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ బాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన అనంతరం, శంకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల పార్టీని, పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లో మళ్ళీ ప్రారంభం కావాలంటే తెలుగుదేశం ప్రభుత్వ రావాలని, ప్రజల అభ్యున్నతి సంక్షేమము ఒక తెలుగుదేశం ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందనీ, ప్రజలకు చేరువైన అన్న క్యాంటీన్లో తిరిగి పునః ప్రారంభమవ్వాలని కోరుతున్నామని నా వంతు బాధ్యతగా ఈ అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నానని ప్రజల అభిమానం పుష్కలంగా ఉందని, చంద్రబాబు పాలనను ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లో నిర్వహించడం ఆనందంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రజల అవకాశం కల్పించాలని అన్నారు. 300 రోజులు పూర్తి అయిన సందర్భంగా అన్న క్యాంటీన్ వద్ద కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మి రాజ్యం, మాజీ కౌన్సిలర్ పాండ్రంకి శంకర్ , జిల్లా తెలుగదేశం పార్టీ కోశాధికారి మరియు కస్టర్ ఇంచార్జీ ఇప్పిలీ తిరుమల నియోకవర్గం ప్రెసిడెంట్ రెడ్డి శంకర్, మాజీ %ూవీజ% చైర్మన్ ముకళ్ళ శ్రీను, గార మండల పార్టీ అధ్యక్షులు గొండు వెంకట రమణమూర్తి, బగ్గు నలమహా రాజు, రూరల్ మండలం టీడీపి ప్రధాన కార్యదర్శి కంచు దశరథ, మాజీ డైరెక్టర్ బొల్లా నాగేంద్ర యాదవ్, రాష్ట్ర శ్రీ శయన సాధికారిక కమిటి డైరక్టర్ చింతనిప్పుల రాజేంద్ర, కోర్లం సూరిబాబు, గొండు శ్రీను, పాత్రునివలస మాజీ సర్పంచ్ పంచి రెడ్డి అప్పలనాయుడు, తులుగు మాజీ సర్పంచ్ కోయ్యాన జగదీష్, మాజీ డైరెక్టర్ కళ్ళి యర్రాన్న రెడ్డి, నియోజకవర్గం ప్రెసిడెంట్ దొండపాటి నవీన్ కుమార్, అరసవిల్లి టిడిపి నాయకులు కొయ్యన రామ్మోహన్ రావు, మాజీ సర్పంచ్ ఎండు చిన్నారావు, భైరి వనిపేట సర్పంచ్ భైరి నరేష్, మాజీ ఎంపిటిసి అంబటి వైకుంఠం, నియోజకవర్గం తెలుగు యువత ఉపఅధ్యక్షులు కోర్ను సురేష్, ఎంపిటిసి కొర్ను జొగులు, దేవల్ల విస్సూ, తెలుగు యువత కార్యదర్శి గొండు శ్యామ్ సుందర్, తెలుగు యువత కార్యదర్శి చెన్న రమణ, వైస్ ప్రెసిడెంట్ కుంచాల అది నారాయణ, రంధీ రామ రాజు, ఐటీడీపీ కోఆర్డినేటర్ చింతు హిమాగిరి, భూసి రమేష్, మైనారిటీ సెల్ అద్యక్షులు షేక్ నిజం ఉందిన్, చీపురు రమణ, బలగ రమణ, రాయి కిరణ్, గురుగుబిల్లి కమలనాథం, నైరా టీడీపీ నాయకులు బొబ్బాది రమణ మూర్తి, కుంచాల సురేష్, పొన్నాడ కిషోర్, పొన్నాడ ప్రసాద్, చిపురు రమణ, అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రసవ వేదనతో బాధపడుతున్న ఆవుకు
# శస్త్ర చికిత్స చేసిన పశువైద్యాధికారి



కోటబొమ్మాలి, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్: కురుడు పశువైద్యాధికారి డా.లఖినే ని కిరణ్ కుమార్ ప్రసవ వేదనతో బాధపడుతున్న ఆవుకి శస్త్ర చికిత్స చేయించి దూడను సురక్షితంగా బయటికి తీశారు. వివరాల్లోకి వెళితే టెక్కలి మండలం నౌపాడ రైల్వే స్టేషన్ గ్రామం జీరు ప్రసాదరావుకి చెందిన ఒక సంకర జాతి జెర్సీ తొలుసూరి ఆవు పడ్డ మంగళవారం రాత్రి 7 గంటల నుండి ప్రసవ వేదనతో బాదపడుతుండగా, తలగాం గోపాలమిత్ర ద్రోణాచార్య పరిశీలించి సాధారణ ప్రసవానికి ప్రయత్నించినా ఫలితం రాకపోవటంతో రాత్రి ఒంటిగంట సమయంలో కురుడు పశువైద్యాధికారి డా.లఖినేని కిరణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన పరిశీలించి, గర్భాశయ ముఖద్వారం చిన్నదిగా ఉండటం వలన, లోపల దూడ చాలా పెద్దదిగా ఉండి, మెదులుతూ ఉండడంతో వెంటనే శస్త్రచికిత్స చేసి, క్షేమంగా మగ దూడని తీసివేయటం జరిగినది. ఇప్పుడు ఆవు, దూడ క్షేమంగా ఉన్నాయి. ఆవుతో వచ్చిన రైతులు ఆనందం వ్యక్తపరిచారు.

### జేఈఈ మెయిన్స్‌లో
# ప్రతిభ చూపిన భాను ప్రకాష్



నరసన్నపేట, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్: నరసన్నపేట పట్టణానికి చెందిన చమళ్ళ భాను ప్రకాష్ మంగళవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల లో 99.15 పేరసంటైల్‌తో తన సత్తా చాటాడు. భాను ప్రకాష్ 8,9, 10 తరగ తులను నరసన్నపేట సెయింట్ క్లారెట్ పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేశారు. భానుప్రకాష్ తండ్రి చమళ్ల వెంకటే శ్వరరావు పోలాకి మండలం కొల్లివలస గ్రా మంలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. తల్లి గృహిణి. భాను ప్రకాష్ సాధించిన విజయం పట్ల సెయింట్ క్లారెట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. బాల కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రక్తదాతలుగా అమ్మాయిలు ముందుకు రావడం హర్షనీయం
### - స్ఫూర్తి దాతలుగా, రక్తదాతలు
### - గురజాడ విద్యాసంస్థలు



శ్రీకాకుళం, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్: స్థానిక గురజాడ విద్యాసంస్థల అనుబంధమైన గాయత్రి మేనేజ్మెంట్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు సుమారు 300 మంది పాల్గొని యువతను స్ఫూర్తిగా తీసుకొని రక్తదానం చెయ్యటానికి ముందుకు రావటం హర్షణీయమని ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్ మోహన్ రావు అన్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని కళాశాల అధినేత స్వామి నాయుడు , లైన్స్ క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు పొన్నాడ రవికుమార్, జెసిఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు కూన అనిల్ కుమార్ తో పాటు, ప్రారంభించి మాట్లాడుతూ శ్రీకాకుళంలో రక్త కొరత ఎక్కువగా ఉందని , రక్త దాతలు సహృదయంతో ఆలోచించి యువతను స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికై స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. అలాగే పత్రిక రంగాల్లో ఉంటూ నిత్య సేవలు చేయటం కష్టతరమని అందుకు శివతేజని అభినందించా లన్నారు. గాయ త్రి కళాశాలల అధినేత స్వామి నాయుడు, డైరెక్టర్ సంయుక్త , కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ పూలఖండం శ్రీనివాస్ లు మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు గాయత్రి విద్యాసంస్థలలో రక్తదాన సేవలు మా విద్యార్థుల ద్వారా అందిస్తున్నామని, అందుకు ప్రతి ఒక్క విద్యార్థినీ అభినందించక తప్పదన్నారు. ఈరోజు అబ్బాయిలకు దీటుగా అమ్మాయిలు కూడా తమ రక్తపు బొట్టును అందించటం నిజంగా మాటలకందని విషయమన్నారు. శ్రీకాకుళం ఇండియన్ రెడ్ క్రాస్ అలాగే లైన్స్ క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరుగుతుండడం ఆనందంగా ఉందని, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు ప్రతి ఒక్క విద్యార్థికి రక్తదానంపై అవగాహన కల్పించడం గొప్ప విషయమని, వారి సహకారం మరువలేనిదన్నారు. అమ్మాయిలను స్ఫూర్తిగా తీసుకొని యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు. ఈ మహోత్తర కార్యక్రమానికి అలాగే ఈ రక్తదాన శిబిరం విజయవంతమావ్వడానికి ముఖ్య పాత్ర పోషించిన ఉర్లం. శివతేజకు కృతజ్ఞతలు తెలిపారు. లైన్స్ క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు పొన్నాడ రవికుమార్ మాట్లాడుతూ గురజాడ విద్య సంస్థల యాజమాన్యానికి కృతజ్ఞతలని విద్యార్థిని విద్యార్థులు చదువులు, క్రీడలతో పాటు సేవా రంగాల్లో కూడా ముందుండాలని, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమా న్యం, బీఈడీ ప్రిన్సిపల్ రంగారావు, గౌరీ శంకర్, కంప్యూటర్ విభాగం నాయుడు విద్యార్థిని విద్యార్థులు, కళాశాల విద్యార్థి విభాగం కోఆర్డినేటర్ పొడుగు చరణ్, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు సిల్లా రమేష్, గిరీష్, లైన్స్ క్లబ్ సెంట్రల్ ట్రెజరర్ శిల్లామణి, లైన్స్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ కొంతం సునీల్, జాతీయ యువజన అవార్డు గ్రహీత ఇండియన్ రెడ్ క్రాస్ శ్రీకాకుళం పెంకి చైతన్య, పవన్, టెక్నీషియన్స్ తదితరులు పాల్గొన్నారు.

### జేఈఈ మెయిన్స్‌లో
# సూపర్ 60 విద్యార్థుల ప్రతిభ



శ్రీకాకుళం, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఐఐటీ సూపర్ 60 విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. సీతంపేట, ఐటీడీఏ ఆధ్వర్యంలో శ్రీకాకుళం వైటీసీలో నిర్వహిస్తున్న ఐఐటీ సూపర్ 60 విద్యార్థుల్లో 30 మంది మెయిన్స్ పరీక్షకు హాజరవ్వగా 20 మంది జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించారు. వీరిలో 6 గురికి భారతదేశంలోని ప్రము ఖ కళాశాలల్లో సీట్లు వస్తాయని కళాశాల కోర్స్ డైరెక్టర్ మురళీబాబు తెలిపారు. ఈ ఏడాది ద్వీతీయ సంవత్సరం విద్యార్థులకు కోర్స్ చాలా ఆలస్యంగా ప్రారంభిం చామని, అయినప్పటికీ కోర్సు ప్రారంభించిన 5 నెలల్లోనే 20 మంది విద్యార్థులు అడ్వాంస్డ్ కు అర్హత సాధించడం గొప్ప విషయమని ఐటిడిఎ పీవో కల్పనకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అర్హత సాధించిన విద్యార్థులను, సీట్లు సాధించిన విద్యార్థులను పీవో ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలోని అన్ని ఐటిడిఎల పరిధిలో నిర్వహిస్తున్న ఐఐటీ కోర్సుల కళాశాలల్లో సీతంపేట, ఐటిడిఎ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళాశాల ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు.

# నేషనల్ మీట్‌కు సెలెక్ట్ అయిన హరీష్



నరసన్నపేట, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం సత్యవరం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కొంక్యాన హరీష్ జిల్లా స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్‌లో రన్నింగ్, లాంగ్ జంప్ లలో ప్రతిభ చూపి అహ్మదాబాద్ లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకుఅవకాశం సాధించితన ప్రతిభను నిరూపించుకున్నాడు. అహ్మదాబాద్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఆథలిటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు విద్యార్థికి అవసరమైన కొంత ఆర్థిక సహాయాన్ని పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందజేశారు. హరీష్ రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో తన ప్రతిభ చాటాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వకుల రత్నమాల, ఉపాధ్యాయుల కింజరాపు లక్ష్మణరావు, కేశవరావు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటించండి ప్రాణాలు కాపాడుకోండి




శ్రీకాకుళం, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్: జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా సూచనపై నేడు కార్యదర్శి జిల్లా న్యాయ సేవధికారి సంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జి ఆర్ సన్యాసి నాయుడు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయం న్యాయ సేవ సదన్ లో ఎంపీ ఆర్ లా కళాశాల మరియు అంబేద్కర్ యూనివర్సిటీలోని లా కాలేజీ విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జడ్జిగారు జనన ధ్రువపత్రము మరణ ధ్రువ పత్రము మరియు పెండ్లి రిజిస్ట్రేషన్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ ఆస్తుల రిజిస్ట్రేషన్ తదితర అంశాలపై విద్యార్థులకు సంబంధిత అధికారులతో మాట్లాడించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా శ్రీకాకుళం చెందిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పీవీ గంగాధరరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో ట్రాఫిక్ నియమాలు కోసం విపులంగా వివరించారు ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టార్ రవికుమార్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం వివరించారు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జి వెంకటరావు జనన మరణ ధ్రువ పత్రముల జారీ కోసం వివరించారు అలాగే డిస్ట్రిక్ట్ పంచాయతీ ఆఫీసర్ పి వెంకటేశ్వరరావు కూడా ఈ ద్రోపత్రముల జారిపై న్యాయ విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఆర్ లా కళాశాల ప్రిన్సిపల్ కే మోషే డిస్ట్రిక్ట్ పంచాయతీ ఆఫీసర్ పి వెంకటేశ్వరరావు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పీవీ గంగాధర్ రావు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జి వెంకట్రావు సబ్ రిజిస్టర్ శ్రీకాకుళం రవికుమార్ ఎచ్చెర్ల లా కాలేజీ ఫ్యాకల్టీ టాంకాల బాలకృష్ణ న్యాయవాది గేదెల ఇందిరా ప్రసాద్ పెద్ద సంఖ్యలో న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి
### జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్



శ్రీకాకుళం, ఫిబ్రవరి 13( మేజర్ న్యూస్): ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది చిత్త శుద్ధితో, నిబద్ధతతో అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ అన్నారు. జిల్లాలో అందుతున్న వైద్య సేవలు, నెలవారీ లక్ష్యాలు, ప్రగతి తదితర అంశాలపై మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, ప్రసవాల సంఖ్య, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ, మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సేవలు, వెల్ నెస్ కేంద్రాలు, 104, 108 పనితీరుపై సంబంధిత వైద్యాధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి వైద్య సేవలందించే ఫ్యామిలీ ఫిజిషయన్ విధానం, అలాగే ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందుల పంపిణీ గురించి తెలుసుకున్నారు. అసంక్రమిత వ్యాధుల సర్వే, ఆయుష్మాన్ భారత్ సర్వే, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది సంఖ్య, ఖాళీల వివరాలు అడిగారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది పనితీరును మెరుగుపరచాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, మాతా శిశు మరణాల నివారణలో భాగంగా ప్రసవాలన్నీ ప్రభుత్వాస్పత్రుల్లోనే జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి గనక ఆరోగ్య కేంద్రాల్లో ఓపీ సేవలు పెరగాలని పేర్కొన్నారు. వైద్యాధి కారులు కూడా పనితీరును మెరుగుపరుచుకుని ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తమ పరిధి లోని గర్భిణులకు స్కానింగ్, గైనికాలజిస్ట్ వైద్య సేవలను ఉచితంగా అందించాలన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా అందించే వైద్య సదుపాలయాలను మరింత మంది సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజలలో మంచి డాక్టర్లుగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డా.బి.మీనాక్షి, డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రసాదరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సి.పి.శ్రీదేవి, డిపిఎంఓ వెంకట లక్ష్మీ, ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ ప్రకాశరావు, మాస్ మీడియా అధికారి పైడి వెంకట రమణ తదితరులు.

# సీఎం సహాయ నిధి పంపిణీ

పాలకొండ, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్: మండలంలోని వాటుపాగు గ్రామానికి చెందిన వారాడ సంజీవనాయుడు అనారోగ్యంతో బాధపడుతుండతంతో శాసన మండలి విప్ పాలవలస విక్రాంత్ సిపార్సుతో సీఎం సహాయ నిధి కింద రూ.1.50 లక్షలు చెక్కు రాగా, దానిన్ని మంగళవారం మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ పాలవలస రాజశేఖరం, శాసన మండలి విఫ్ పాలవలస విక్రాంత్ చేతులమీదగా బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వావాలపల్లి రాజారావు, పనుకువలస ఎంపీటీసీ కోట అజయ్‌కుమార్, వారాడ జగన్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నూతన గొదా ములప్రర భొత్వము

రామభద్రపురం, ఫిబ్రవరి 13, మేజర్‌న్యూస్: రామబద్రపురము గ్రామం లో ఉన్న కో ఆపరేటవ్ బ్యాంకు లో ఉన్న నూతన గోదాముల ప్రారంభోత్సవం సంబంగి వెంకట చినప్పలనాయుడు (ఎం మ్మెల్యే వస్తున్నారు కావున మండలం లోని జడ్పీటీసీ అప్పికొండ సరస్వతిఎంపీపీ చొక్కాపు లక్ష్మణ్ రావు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ లు, గ్రామ సర్పంచ్ లు,బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ ,జేసీయస్ కన్వీనర్ చింతల సింహాచలం నాయుడ, మండల పార్టీ అధ్యక్షులు అప్పికొండ లక్షుము నాయుడు మండల పార్టీ కార్యవర్గ సభ్యులు,యువజన అధ్యక్షులు ఏక్ నాద్,పార్టీ ముఖ్యనాయకులు, సర్పంచ్.లు య పిటిసీ లు వై స్ అర్ అభిమానులు, కార్యకర్తలు రావాలిసిందిగా కోరుకుంటున్నాము.

